# రాజ్యాంగం ప్రకారం చైర్‌పర్సన్ ఎన్నిక

**- తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న - చైర్‌పర్సన్ అవిశ్వాసంపై కోర్టుకు**

**తాండూరు, జనవరి 31, ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగం ప్రకారమే చైర్‌పర్సన్ ఎన్నిక జరుగుతుందని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న అన్నారు. మంగళవారం తన నివాసంలో చైర్‌పర్సన్ స్వప్న విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపల్ నూతన చట్టాన్ని తీర్మానం చేసనప్పటికి ఆమోదం పొందడంలో జాప్యం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ నూతన చట్టంలోని మార్పులను అదునుగా చేసుకొని కొందరు తనపై అవిశ్వాసం పెట్టి చైర్‌పర్సన్ పదవి నుండి తొలగించాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై న్యాయస్థానాన్ని అశ్రయించడం జరిగిందని తెలిపారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా అవిశ్వాసానికి సవాల్‌గా కోర్టు స్టే ఇవ్వడం జరిగిందని చైర్‌పర్సన్ స్వప్న మీడియాకు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ఆశీర్వాదంతో తనకు న్యాయం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# వికారాబాద్ నూతన కలెక్టర్‌గా నారాయణరెడ్డి

**వికారాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా నారాయణరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నిఖిల బదిలీపై వెళ్ళడంతో నారాయణరెడ్డిని నియమించారు. త్వరలోనే నారాయణరెడ్డి బాధ్యతలు చేప్పటనున్నారు,

# రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ఎస్.హరీష్



రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ ఎస్.హరీష్, బదిలీపై వెళుతున్న కలెక్టర్ ఆమోయ్‌కుమార్.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 31, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగ ళవారం భారీ ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టింది. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్న ఆమోయ్‌కుమార్ మేడ్చల్ జిల్లాకు బదిలీ కాగా మెదక్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తు న్న ఎస్.హరీష్ రంగారెడ్డిజిల్లాకు బదిలీ అయ్యారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీ లో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. రంగారెడ్డి జిల్లాకు బదిలీ వస్తున్న కలెక్టర్ ఎస్.హరీష్ బాధ్యతలు స్వీకరించను న్నారు. రాష్ట్రంలో త్వరలో సార్వత్రిక ఎన్నికలు రాబోతుండటంతో భారీ స్థాయిలో ఐఏఎస్‌ల బదిలీలు జరగడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా ఆమోయ్‌కుమార్ నియామకం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 31, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా డి.ఆమోయ్‌కుమార్ నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా అమోయ్‌కుమార్ నియమితులయ్యారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఉన్న హరీశ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. మంగళవారం రాత్రి ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగ 15మంది కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా అమోయ్‌కుమారి నియమితులుయ్యారు. ఇన్‌చార్జి కలెక్టర్‌గా పనిచేసిన హరీశ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గ బదిలీ అయ్యారు. ఆయన మెదక్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా హరీశ్ కొన్నాళ్ల నుంచి పనిచేస్తున్న సంగతి తెలిసిందే. ఇక మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లాకు కొత్తగ రెగ్యులర్ కలెక్టర్ నియామకం జరగటం ప్రాధాన్యతను సంతరిం చుకోనుంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు గతంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గ ఉన్న శ్వేతమహంతి కొన్నాళ్ల పాటు, మెదక్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న హరీశ్ మేడ్చల్ జిల్లాకు ఇన్‌చార్జి కలెక్టర్‌గా పనిచేసిన సంగతి తెలిసిందే. ఇక మేడ్చల్ జిల్లాకు నూతనంగ రెగ్యులర్ కలెక్టర్‌గా డి.అమోయ్‌కుమార్ నియమి తులు కావటం ప్రత్యేకతగా చెప్పవచ్చు.

# వ్యవసాయం ప్రపంచంలోనే గౌరవమైన ఉద్యోగం

**- తాండూరు కందిపప్పుకు భౌగోళిక గుర్తింపు అభినందనీయం**
**- భవిష్యత్తులో ఉద్యాన పంటలకే డిమాండ్ పెరుగుతుంది**
**- త్వరలో జిల్లాకు పాలమూరు ఎత్తిపోతల నీరు**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి**

**తాండూరు, జనవరి 31, ప్రభాతవార్త :**
వ్యవసాయంకంటే గౌరవప్రదమైన ఉద్యోగం ప్రపంచంలో ఏమీ లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు కందిపప్పు భౌగోళిక గుర్తింపుపై మంగళవారం తాండూరులోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అథితిగా హాజరై కందిపప్పు భౌగోళిక గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు జి.రంజిత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి, ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... తాండూరు కందిపప్పుకు భౌగోళిక గుర్తింపు రావడం అభినందనీయమని అన్నారు. ప్రపంచంలో వ్యవసాయం కంటే గొప్ప ఉద్యోగం ఏమి ఉండదన్నారు. వ్యవసాయం లోకాన్ని బతికించడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన జీవిన విధానాన్ని నేర్పుతుందని చెప్పారు. భవిష్యత్తులో ఆహార పంటల కంటే ఉద్యాన పంటల ఆవశ్యకత పెరుగుతుందని అన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి పంటల కంటే ఉద్యాన పంటలు, నూనె గింజలు, పప్పుదినుసులకు డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. రైతులు అధెనాతన విధానాన్ని అనుసరించి పంటదిగుబడిని పెంచుకోవాలని సూచించారు. రైతులకు అధికారులు, శాస్త్రవేత్తలు మరింత అవగాహన కల్పించాలని అన్నారు. తాండూరు కందిపప్పు విశిష్టమైన భౌగోళిక గుర్తింపు ఇవ్వడం ద్వార భారత వాణిజ్య పరిశ్రమల శాఖ ఆద్వర్యంలో అంతర్జాతీయంగా వర్తక వ్యాపారం చేసుకోవడానికి వీలవుతుందని తెలిపారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 10 అంశాలకు భౌగోళిక గుర్తింపు లభించగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 6 అంశాలకు జియో ట్యాగింగ్ లభించిందని, ఇందులో 16 అంశంగా తాండూరు కందిపప్పుకు గుర్తింపు లభించిందని అన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని, తాండూరు కందిపప్పు ప్రతిష్టతను నేడు కేంద్రం గుర్తించిందన్నారు. తాండూరు కందిపప్పు భౌగోళిక గుర్తింపు అంశంపై విద్యార్థుల పాఠ్య పుస్తకాలలో చేర్చేందుకు సీఎం కేసీఆర్‌తో చర్చిస్తానని తెలిపారు. అంతేకాకుండా త్వరలో వికారాబాద్ జిల్లాకు పాలమూరు ఎత్తిపోతల నీటి జలాలను పారిస్తామని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కంటే పాలమూరు ఎత్తిపోతల చాలా పెద్దదని అన్నారు. ఆసియాలోనే ఎక్కడా లేని విధంగా ఒక్కొక్కటి 149మెగావాట్ల పంపుసెట్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొంతమంది దురుద్దేశంతో కేసులు వేసి పనులను ఆపే ప్రయత్నం చేశారని అన్నారు. ఏది ఏమైనా ఎన్ని అడ్డంకులు వచ్చినా సీఎం కేసీఆర్ నేతృత్వంలో పక్కా పాలమూరు ఎత్తిపోతల త్వరలో ప్రారంభంకాబోతుందని తెలిపారు.



కందిపప్పు భౌగోళిక గుర్తింపు పత్రాన్ని అందజేస్తున్న మంత్రి

మరోవైపు కేంద్ర ప్రభుత్వానికి రెండు తెలుగు రాష్ట్రలకు సంబంధించి కృష్ణా నది జలాల వాటా పంపకంలో తొమ్మిదేళ్ల పరిపాలన సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు కేంద్రం తెలంగాణలో ఏ ఒక్క నీటి ప్రాజెక్టును కూడ నిర్మించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పుకునే నేతలు నదిజలాల పంపకంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో ప్రశ్నించాలని చురకలేశారు. అనంతరం తాండూరు మండలం అంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన రైతువేధికను మంత్రి నిరంజన్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిఖిల, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, డీసీసీబి చైర్మన్ మనోహార్‌రెడ్డి, జిల్లా గ్రంథాల చైర్మన్ రాజుగౌడ్, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, ఎంపీపీలు బాలేశ్వర్‌గుప్తా, కరుణ, వ్యవసాయ విశ్వవిద్యాలయం సంచాకులు డాక్టర్ జగదీశ్వర్, తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ సుధాకర్, సుధారాణి పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్‌కి పదవీ గండం ఉందా ?

**-రాంపల్లి ఓ రెస్టారెంట్‌లో రహస్య మంతనాలు**
**-మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు చర్చ**



రాంపల్లిలో మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని రహస్య మంతనాలు

**కీసర, జనవరి31, ప్రభాతవార్తః**
దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్‌పై అవిశ్వాసం పెట్టెందుకు అసమ్మతి కౌన్సిలర్లు రహస్య మంతనాలు కొనసాగించారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో అండర్ ది ట్రీస్ గార్డెన్‌లో దమ్మాయిగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డితో పాటు మరో 10 మంది కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు బేరసారాలు చేశారనే వార్త దమ్మాయిగూడ మున్సిపల్ మొత్తం వ్యాపించింది. మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలో చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్‌పై 17 మంది కౌన్సిలర్లు మొదటి నుండి అసంతృప్తితో ఉన్నారు. అభివృద్ధి విషయంలో చైర్మన్ ఏమి చెప్పినా పట్టించుకోకపోతుండేదని, ఆమెకు నచ్చినట్లు పని చేసుకుంటూ పోతూ ఉండేదని కౌన్సిలర్లు చర్చించుకున్నట్లు సమాచారం. అభివృద్ధి విషయంలో ఎంటెద్దు పోకడ పోయేదని కౌన్సిలర్లు బహిరంగంగానే చెప్పడం విడ్డూరం. అయితే చైర్మన్ బరిలో కౌన్సిలర్ పండాల అనురాధ యాదగిరిగౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ మాదిరెడ్డి నర్సింహ్మారెడ్డిలు బరిలో ఉన్నట్లు తెలుస్తుంది. మున్సిపల్ కౌన్సిలర్లు మాత్రం ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని బహిరంగంగానే వాపోయారు. ఈ తరుణంలో అవిశ్వాసంకు కౌన్సిలర్లు తెరలేపారు. రాంపల్లిలోని అండర్‌గ్రౌండ్ ది ట్రీస్ గార్డెన్స్‌లో రహస్య భేటి అయ్యారు. మున్సిపల్ అభివృద్ధికి చైర్మన్ సహకరించడం లేదనే ప్రధాన అంశంపై చర్చించి అవిశ్వాసం పెట్టాలని తీర్మాణం చేసుకున్నట్లు సమాచారం. కాగా మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్‌పై అవిశ్వాసం తీర్మాణం పెడతారా లేక మంత్రి సముదాయిస్తే ఊరుకుంటారా అనేది వేచి చూడాల్సిందే.

## మన ఊరు..మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం

**-ముదిరాజ్ భవన నిర్మాణనికి భూమి పూజ**

**బొంరాస్‌పేట్, జనవరి31, ప్రభాతవార్త ః** బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంను నిర్వహించారు. స్వయంగా ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి ప్రజల దగ్గరకు వెళ్ళి వారి సమస్యలను అడిగితెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న వివిధ వార్డులలో త్రాగునీరు, కరెంట్, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, విద్యా, వైద్యం వంటి అనేక సమస్యలను అయనే స్వయంగా సమస్యలు తెలుసుకున్నారు. త్రాగునీరు అందని ఇండ్లకు మిషన్ భగీరథ ద్వార నల్లాలనువెంటనే ఏర్పాటు చేసి త్రాగునీరు అందించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం ముదిరాజ్ భవన నిర్మాణానికి అయన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. భవన నిర్మాణానికి 3వందల గజల భూమిని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కేటాయించడం జరిగిందని మండల అధ్యక్షులు తిరుపతయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అన్ని కులాలకు, మతాలకు భేదాభిప్రాయం లేకుండా అందరికి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందనిఅన్నారు. రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టంకట్టాలన్నారు. ముదిరాజ్ భవన భూమిపూజ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమీబాయి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి, టీటీ రాము నాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, దేశ్యానాయక్, సర్పంచ్ స్వరూప, ఎంపిటీసిలు నారాయణరెడ్డి, తిరుపతయ్య, ఉపసర్పంచ్, మల్లేష్‌డ్, మోనచారి, వెంకటయ్య, రాములు, దస్తయ్య తదితరులు పాల్గోన్నారు.



ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమిపూజలో పాల్గోన్న ఎమ్మెల్యే

# సమయం ఆసన్నమవుతుంది నాయకా

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దుగ్యాల ప్రదీప్‌రావు**
**- షాద్‌నగర్‌లో విజయవంతమైన బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం**
**- హాజరైన పలువురు నాయకులు, కార్యకర్తలు**

**షాద్‌నగర్, జనవరి 31, (ప్రభాతవార్త) :**
రాష్ట్రంలో బీజేపీ పార్టీని అధికారంలో కూర్చొబెట్టడానికి సమయం అసన్నమైందని, ప్రతి కార్యకర్త నాయకుడు వచ్చే ఎన్నికల సమరం కోసం ఇక సిద్ధమవ్వాల్సిన సమయం ఇదేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు బీజేపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణ శివారులోని బైపాస్‌లో ఉన్న కుంట్ల రాంరెడ్డి గార్డెన్‌లో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి ఆధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు, బీజేపీ రాష్ట్ర నాయకుడు టి.ఆచారి, చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వరరెడ్డి, దళిత మోర్చ రాష్ట్ర నాయకుడు కొప్పు భాష, రాష్ట్ర అధికార ప్రతినిధి టి.వీరేందర్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజ్, అందెల శ్రీరాములు, లచ్చిరెడ్డి, బీజేపీ జిల్లా ఇంఛార్జీ అరుణ్, రాష్ట్ర నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి, పోరెడ్డి నర్సింహారెడ్డి, పాపయ్యగౌడ్, సుధాకర్‌శర్మ, కంచర్ల ప్రకాష్, కొత్త అశోక్‌గౌడ్, అంజయ్యయాదవ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని గద్దెదించే సమయం ఆసన్నమైందని, ఇంతకంటే మంచి సమయం బీజేపీకి రాదని, అందుకు ప్రతి కార్యకర్త రాబోయేరోజుల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడితేనే తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం




బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న దుగ్యాల ప్రదీప్‌రావు

సాధ్యమవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ముఖ్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి మెలిసి పనిచేస్తేనే అది సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చనిపోయిందని ఆ పార్టీతో పెద్దగా సమస్య లేదని ఆయన అన్నారు. గడ్డాలు పెంచుకొని పాదయాత్రలు చేస్తే అధికారం రాదని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. అనంతరం బీజేపీ సీనియర్ నాయకుడు టి.ఆచారి మాట్లాడుతూ... జిల్లాలోనే ఏ నియోజకవర్గంలో ఎక్కడైనా ఎక్కువ మంది ఎమ్మెల్యే టికెటు రేసులో ఉంటే వారికి ప్రజా మద్దతు కూడా ఉండాల్సిన అవసరం ఉందని, అలాంటి వారికే టికెట్ వరిస్తుందని అన్నారు. టికెటు కోసం పైరవీలు, చెక్కర్లు కొడితే టికెట్ రాదని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లోకెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిపై పోరాటాలు చేయాలని ఆయన నాయకులకు సూచించారు. అదేవిధంగా జిల్లా ఇంఛార్జీ బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. జిల్లాల్లో అన్ని మండలాల్లో, గ్రామాల్లో బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల ఇంచార్జీలు కష్టపడి పనిచేయాలని సూచించారు. విధిగా కార్నర్ మీటింగ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మాజీ ఎంపీ కొండవిశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్‌పార్టీకి విధి విధాలు లేవని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడి నిర్ణయాలతోనే పార్టీ నడుస్తుందని ఆయన విమర్శించారు. అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ సాధించి అధికారంలోకి వచ్చే వరకు ప్రతి మీటింగ్‌లో లక్ష్మీ దేవిపల్లి రిజర్వాయర్ గూర్చి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రిజర్వాయర్ ను పూర్తిగా విస్మరించారని ఆయన ఎద్దేవా చేశారు. కూర్చీ వేసుకొని రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లా రైతాంగానికి సాగునీరు అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేటికీ ఎలాంటి పనులు చేపట్టలేదని ఈ రిజర్వాయర్ పనులకు గాను ఈ శీతాకాల సమావేశాల్లో నిధులు కేటాయించి పనులు చేపట్టాలని లేని పక్షంలో బీజేపీ మరో తెలంగాణ ఉద్యమానికి సైతం పూనుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అందెబాబయ్య, యువ నాయకుడు మిథున్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రేమ్‌రాజ్, అరుణ్‌కుమార్, దేపల్లి ఆశోక్‌గౌడ్, భూపాల చారి తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు మేడ్చల్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస నోటీసు

## మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్ తొలంగిపుపై కలెక్టర్‌కు వినతి

**మేడ్చల్, జనవరి 31. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ వివాదం రోజు రోజుకు తీవ్ర ఉత్కంఠగా మారి మున్సిపాలిటిలో ఏం జరుగుతుందోననే అయోమాయానికి దారితీసింది. ముందుగా ప్రభాతవార్త ఊహించిన విధంగానె చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణానికి తెరలేపి కౌన్సిలర్లు మంగళవారం కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణ నోటీసు అందజేశారు. కాగా చైర్మన్ అవిశ్వాస తీర్మాణానికి గాను జనవరి 30 వే తేది కౌన్సిలర్లు డెడ్ లైన్ పెట్టుకోగా ముందే పసిగట్టిన మంత్రి మల్లారెడ్డి తీవ్ర ప్రయత్నాలు జరిపి కలెక్టర్‌కు కౌన్సిలర్లు నోటీసు ఇవ్వకుండా ఆ ఒక్క రోజు అపగలిగారు. అంతే కాకుండ కౌన్సిలర్లను తిరిగి తన వైపు తిప్పేందుకు గాను మున్సిపల్ చైర్మన్ దీపికతో పాటు ఆమె భర్త నర్సింహారెడ్డి వారితో సంప్రదింపులు జరిపి స్వంత పార్టీలో వ్యతిరేక గళం విప్పిన 16 మందికి గాను ముగ్గురిని మాత్రం తమ వైపు తిప్పుకున్నట్లు తెలుస్తుంది. మొదట్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మినహ అందరూ చైర్మన్‌కు వ్యతిరేకంగా నిరసన గళం విప్పినప్పటికిని 30 తేది డెడ్‌లైన్ రోజు మాత్రం మరో ముగ్గురిని చైర్మన్ తన వైపు తిప్పుకోగలిగాడు. 23 వార్డులున్న మున్సిపాలిటిలో అధికార పార్టీకి చెందిన 19 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో చైర్మన్ పోను 18 మంది ఉన్నారు. 18 మందిలో కూడ మొదిటి నుండి 16 మంది వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో ఎట్టకేలకు ఎన్ని ప్రయత్నాలు చేసినా 13 మంది స్వంత పార్టీ వారితో పాటు మరో ఇద్ద రు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపె ట్టారు. దీంతో చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి పదవికి గండం ఏర్పడినట్లు అయ్యింది.



జిల్లా అదనపు కలెక్టర్‌కు అవిశ్వాస నోటీసు అందజేసిన మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు

**మంత్రి ఎటు వైపు......**
మేడ్చల్ మున్సిపాలిటిలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన నాటి నుంచి కూడ మంత్రి మల్లారెడ్డి తన ప్రియ శిష్యుడుగా ఉన్న చైర్మన్ దీపిక భర్త నర్సింహారెడ్డి వైపే మొగ్గు చూతున్నట్లు తెలిసిన విషయమే. కాగా ఇటీవల కాలంలో చైర్మన్ ఒంటెద్దు పోకడలు, నిధుల గోల్‌మాల్, అభివృద్దిలో అవినీతి మయం తదితర విషయాల్లో కౌన్సిలర్ల నుండి తీవ్ర వ్యతిరేకత కొనసాగుతున్నది. దీంతో చైర్మన్ దీపిక నర్సింహారెడ్డిపై స్వంత పార్టీ నాయకులే నిరసన గళం విప్పారు. మున్సిపాలిటిలో ఇంత నడుస్తున్నా మంత్రి మాత్రం తన ప్రియశిష్యుడి వైపే ఉన్నట్లు స్పష్టమౌతుంది. చైర్మన్‌కు వ్యతిరేకంగా ఉన్న 16 మందిలో కూడ మీకు ఎవరికైనా చైర్మన్ పదవిని ఆశించే దమ్ముంటే ముందుకు రావాలని మంత్రి ఓ పక్క చెబుతున్నారు, అదే విదంగా మరో పక్క తనకు నర్సింహారెడ్డిపై అంత ప్రేమ ఏమి లేదని అంటూకౌన్సిలర్లు కలెక్టర్‌కు అవిశ్వాసం పెట్టకుండా డెడ్‌లైన్ 30 వ తేదీన సముదాయించాడు. కాగా మంగళవారం తిరిగి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణం కాపి అందించే వరకు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మీకు 16 మంది కౌన్సిలర్లు కావాలా లేక ఒక చైర్మనే కావాలా అనే విషయం తేల్చుకోవాలని కౌన్సిలర్లు మంత్రికి సవాల్ విసిరినా కూడ చైర్మన్ దీపిక వైపై ఆయన మొగ్గు చూపుతూ ఒకరి వెనుక మరొకరికి చెబుతూ కాలం వెళ్లదీస్తున్నట్లు తెలుస్తుంది. ఈ అవిశ్వాస తీర్మాణ నోటీసు తంతు ఎక్కడి వరకు చేరుకోనుందో వేచి చూడాల్సిందే.

## షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**-కొత్తూర్ నుండి జేపీ దర్గా వరకు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ**

**కొత్తూర్, జనవరి 31, ప్రభాతవార్త :**
షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని కొత్తూర్ మండలం హాజరత్ జహంగీర్ పీర్ దర్గాలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని ఫరూక్‌నగర్, కొత్తూర్, కొందుర్గ, కేశంపేట, నందిగామ, నందిగామ, చౌదరిగామ, షాద్‌నగర్ ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున్న తరలివచ్చాయి. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ నియోజకవర్గ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనపై కురుక్షేత్ర యుద్ధం మొదలైందని, బీఆర్ఎస్ అక్రమాలను పాతరేస్తామని తెలిపారు. టీఆర్ఎస్ మోసపూరిత పాలన నుంచి షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రజలకు విముక్తి కల్పిస్తామని, దీనికోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని, ప్రతిపల్లె, తాండ, గల్లి, ఊరువాడ ముందుకు కదలాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి తప్పమిగిత పాలకుల నుంచి అధికారుల వరకు ఏ వర్గానికి స్వేచ్ఛ లేదని కాబట్టి బీఆర్ఎస్ పాలన నుండి రాష్ట్ర ప్రజ లకు విముక్తి కల్పిస్తామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం అందించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికి తల్లి లాంటిదని కన్నతల్లి లాంటి పార్టీని కాపాడుకుంటే ప్రజలు మను గడ సాగిస్తారని, కాబట్టి పార్టీ కార్యకర్తల మధ్య విబేదాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసిన కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ స్పూర్తితో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంతో ఎన్నికల్లో విజయబేరి మోగిస్తామని దీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఆలో చించి ఓటు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండ లాల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మహి ళాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.




మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

# ఎజెండా అంశాలపై చర్చించకుండానే ముగిసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

-ఎంపిటిసిలకు విలువలు లేవు..గుర్తింపు లేదు
-నామమాత్ర సర్వసభ్య సమావేశాలు ఎందుకు..?
-గత సమావేశాల్లో తీర్మానం చేసిన వాటిపై చర్యలు లేవు
-సమస్యల పరిష్కారం లేనిది ఎజెండా అంశాలపై చర్చలు ఎందుకన్న ఎంపిటిసిలు
-14లక్షల మండల నిధులతో పనులు చేపట్టటానికి తీర్మానం : ఎంపిపి


శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పాల్గొన్న జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిడిఓ జి.వాణి, తహసీల్దార్ సత్యనారాయణ, ఏడి విద్యుత్, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**శామీర్‌పేట, జనవరి 31, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఏజెండాలోని ఏ ఒక్క అంశంపై (శాఖపై) కూడ చర్చించకుండానే సర్వసభ్య సమావేశాన్ని ముగించారు. కేవలం మండల పరిషత్ జనరల్ నిధులు 14.20లక్షల రూపాయల నిధులు ఎంపిడిఓ కార్యాలయంలో నిర్మాణ,మరమ్మతు పనులకు, నిర్వాహణకు 3లక్షలు, వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టటానికి 11.20లక్షలు ఎంపిటిసిల వారీగ ఖర్చు చేయటానికి సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేశారు. ఈ సర్వసభ్య సమావేశాన్ని మొక్కుబడిగా నిర్వహించినట్లు స్పష్టం అయింది. మంగళవారం శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు అధ్యక్షతన జరిగింది. సర్వసభ్య సమావేశం ప్రారంభించి ఏజెండాలోని ముందుగ వ్యవసాయశాఖపై చర్చించటానికి మండల ఎఒ రమేశ్ వేధిక వద్దకు వచ్చి మాట్లాడుతుండగ పలువురు ఎంపిటిసిలు లేచి గత మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మాణాలపై చర్యలు లేవని, వాటిని అమలు చేయలేదని, ఎంపిటిసిలు అడిగిన సమస్యలు పరిష్కారం కాలేదని, సమస్యలు పరిష్కారం కాని ఈ సర్వసభ్య సమావేశాలు ఎందుకని, శాఖలపై చర్చించటం ఎందుకని ఎంపిటిసిలకు విలువలు లేవని, అధికారులు గుర్తించటం లేదని, ఎంపిటిసిల ఆత్మగౌరవం దెబ్బతింటుందని ఏజెండాలపై చర్చించాల్సిన అవసరం లేదని ఎంపిటిసిలు కె.అశోక్, ఎస్.అశోక్‌రెడ్డి,ఎస్.ఇందిర,ఎ.ఇందిరలు స్పష్టం చేశారు. సమావేశ ఎజెండా సర్క్యులర్ ఆహ్వానం కూడ గ్రామ కావాలికారులతో పంపుతున్నారని, విలువలు లేవని ఎంపిటిసిలుగా మారామని రాజీనామా చేసింది ఉత్తమమని పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు వి.బాలమణి, ఎస్.మోహన్‌రెడ్డి, వై.సుజాతలు మాత్రమే ముందుగా పాల్గొనగా మిగతా కొందరు సర్పంచులు సమావేశం తరువాత వచ్చారు. అయితే వివిధ గ్రామాల్లో పలు సమస్యలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు, వివిధ శాఖల పరంగ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించకుండానే మాట్లాడకుండానే సర్వసభ్య సమావేశాన్ని ముగించారు. ఏజెండా ఉన్నా వాటిలోని ఒక్క అంశంపై కూడ సర్వసభ్య సమావేశంలో చర్చించకుండ సర్వసభ్య సమావేశంను ముగించటంతో అధికారులు అంత బిత్తర పోయి ఆశ్చర్యపోయారు. సర్వసభ్య సమావేశం నిర్వహించారు కాని సమస్యలపై ఏ ఒక్క ప్రజాప్రతినిధి కూడ చర్చకు తీసుకరాకుండ సమస్యలు పరిష్కారం కాని సర్వసభ్య సమావేశం ఎందుకని ఎంపిటిసి సభ్యులే పేర్కొనటం విశేషంగ చెప్పవచ్చు. ప్రతి మూడు నెలలకు ఓసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై, సమస్యలపై ఎంపిటిసిలు చర్చించకుండ సర్వసభ్య సమావేశం ముగిసేలా చేయటం ఇదే తొలిసారిగ చెప్పవచ్చు. కేవలం అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయింపుల కోసం సర్వసభ్య సమావేశం జరిగినట్లు తీర్మాణం చేసినట్లుగ చెప్పవచ్చు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆరంభమైన కొన్ని నిమిషాల్లోనే ముగియటం, ఏ ఒక్క శాఖపై కూడ చర్చించకపోవటం విశేషంగ మారింది. ఈ సందర్భంగ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఎంపిటిసిల వారీగ 11.20లక్షల రూపాయలు ఖర్చు చేయటానికి, మండల పరిషత్ కార్యాలయంలో పలు పనుల కోసం 3లక్షల రూపాయలు కేటాయించటం సభ్యుల ఆమోదంతో తీర్మాణం చేసినట్లు వివరించారు. ఇదీ ఇలా ఉండగ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న అధికారులు ఎలాంటి చర్చ జరగకపోవటంతో ఊపిరిపీల్చుకున్నారు. అయితే సరిపోను నిధులు లేవని ఎంపిటిసిలుగ విసిగిపోతున్నట్లుగా వారిలో ఆందోళన కనిపించింది. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపిపితో పాటు జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిడిఓ జి.వాణి, తహసీల్దార్ సత్యనారాయణ, విద్యుత్ ఎడి రమణారెడ్డి, మెజార్టీ ఎంపిటిసిలు, పలువురు సర్పంచులు, అధికారులు, పాల్గొన్నారు.

## జంతు సంక్షేమానికి పాటుపడాలి

కోట్‌పల్లి వెటర్నరీ డాక్టర్‌మదన్మోహన్


వ్యాసరచన పోటీలో గెలిపొందిన జట్టుకు బహుమతి అందజేస్తున్న కోట్‌పల్లి వెటర్నరీ డాక్టర్ ఎ. మదన్మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఎచ్ వెంకట్‌రత్నం

**కోట్‌పల్లి జనవరి 31, ప్రభాతవార్త :**
జంతువులకు రాజ్యాంగ బద్ధంగా బతికే హక్కు ఉంది జంతువుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని కోట్‌పల్లి వెటర్నరీ డాక్టర్ ఎ.మదన్మోహన్ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో విద్యార్థులకు జంతులపై వన్యప్రాణుల సంరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. జంతువులకు రాజ్యాంగం ఆర్టికల్ 51జి, ప్రకారం బతికే హక్కు ఉందని వాటిని ప్రేమతో ఆదరించి హానిని కలగచేయకుండా బతికించే బాధ్యత భూమి మీద ఉన్న ప్రతి పౌరునిపై ఉందన్నారు.ఈ భూమి మీద ఉన్న ప్రతి జంతువుకు వృక్షానికి బతికే హక్కు ఉందని భారత రాజ్యాంగంలో దీనిని పొందుపరిచారని జంతు బలిదానాలు ఆపాలని పశు సంపదలను పెంచాలని జంతు బలిదానాలు చేసిన ఎవరైనా సరే చట్టము శిక్షిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వెటర్నరీ అసిస్టెంట్ నర్సింలు మాట్లాడుతూ. జంతువులు పెంచడం ద్వారా ప్రజలు ఆర్థికంగా బలపడతారని కుటుంబ పోషణ మెరుగుపడుతుందని ఆహార ఉత్పత్తులు ఎక్కువ మొత్తంలో లభిస్తాయని నేల సారవంతమవుతుందని తద్వారా పంట దిగుబడి పెరిగి కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకట్‌రత్నం ఉపాధ్యాయులు వేణుగోపాల్,అనిత,రాజశేఖర్,విజయ,ఫారుక్, పాల్గొన్నారు,

## వీఆర్‌ఏల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

**కొడంగల్,జనవరి 31ప్రభాతవార్త**
రాష్ట్ర వీఆర్‌ఏల జేఏసి పిలుపు మేరకు కొడంగల్ మండల వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ బుచ్చయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా వీఆర్‌ఏ జేఏసి కో చెర్మెన్, జిల్లా అద్యక్షులు టి.గోపాల్ మాట్లాడుతు సమస్యల సాధనలో భాగంగా రాష్ట్ర వీఆర్‌ఏ జేఏసి పిలుపు మేరకు ఫిబ్రవరి 1,2తేదిల్లో రెండు రోజుల పాటు హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో చేపట్టనున్న మౌన దీక్షకు మండలంని వీఆర్‌ఏలు తరలివెళ్ళనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వీఆర్‌ఏలు ప్రీణ్,సంధ్యారాణీ, మోహన్, అంజనేయులు, బాబు,ఆనంద్,భానుప్రసాద్,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

-బిజెపి కిసాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్



**చౌడాపూర్ జనవరి31,ప్రభాతవార్త :**
బిజెపి నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటామని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ అన్నారు.మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాస్ తల్లి శాంతమ్మ బుధవారం రాత్రి మరణించింది.విషయం తెలుసుకున్న మారుతి కిరణ్ గురువారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నవీన్ కుమార్,జిల్లా సీనియర్ నాయకులు రాము యాదవ్,జిల్లా కార్యదర్శి శ్రీధర్,జిల్లా అధికార ప్రతినిధి బాలకృష్ణ రెడినడ,పూడూరు మండల అధ్యక్షుడు అనిల్,మండల బిజెపి కార్యదర్శి రాజశేఖర్, యువ మోర్చా అద్యక్షుడు శరత్,నర్సింలు, శ్రీనివాస్, రాజేష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి బిఎంఆర్ ఆర్థిక సాయం**
మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాస్ తల్లి శాంతమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందింది విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి అందుబాటులో లేకున్నా అనుచరులతో ఐదువేల రూపాయల ఆర్థిక సాయాన్ని అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.వారిలో యాదయ్య,శివ కుమార్,నర్సింలు,రమేష్,కృష్ణయ్య,ఉన్నారు.

## ఖాళీ లేని సబ్జెక్టు పోస్టులలో నిబంధనలకు విరుద్ధంగా పోస్టులను నిలుపుదల చేయాలి

**కీసర,జనవరి30,ప్రభాతవార్తః**
ఖాళీ లేని సబ్జెక్టు పోస్టులలో నిబందనలకు విరుద్దంగా ఇతర సబ్జెక్టు ఖాళీ పోస్టులను గవర్నమెంట్ ఆర్డర్లు,స్పౌజ్‌లలో భర్తీ చేయటం నిలుపుదల చేయాలని మేడ్చల్ జిల్లా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌రావు డిమాండ్ చేశారు.మంగళవారం నాగారంలోని పిఆర్‌టియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబందనల ప్రకారం డైరెక్టు రిక్యూట్‌మెంట్‌కు 30 శాతం ఖాళీలు ఉంచాల్సి ఉండగా నిబందనలకు విరుద్దంగా ఇప్పటికే గణితం,ఫిజికల్ సైన్స్,ఇంగ్లీష్ పూర్తి ఖాళీలను భర్తీ చేశారన్నారు.ఇది కాకుండా బయోసైన్స్,సోషల్ ఖాళీలలో సబ్జెక్టుకు సంబంధం లేకుండా గణితం,ఇంగ్లీష్ వారిని భర్తీ చేయడం సరికాదన్నారు.ఇతర సబ్జెక్టులలో నింపిన వాటిని రద్దు చేయాలని కోరారు.జిల్లాలో ప్రమోషన్లకు,బదిలీలకు,డైరెక్టు రిక్యూట్‌మెంట్‌కు అవకాశాలు లేకుండా చేపట్టిన అక్రమ బదిలీలను రద్దు చేయాలని కోరారు.లేని పక్షంలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి,పిఆర్‌టియు నాయకులు చీర యాదగిరి,వెంకట్‌రెడ్డి,విఠల్‌రెడ్డి,శ్రీనివాస్,సుధాకర్,రవీందర్‌రెడ్డి,వెంకటేష్,రజినికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పిఆర్‌టియు సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌రావు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కోట్ల రూపాయలతో మున్సిపల్ అభివృద్ధి
- కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా
-మున్సిపల్ చైర్మన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్


మున్సిపల్ సాదారణ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర,జనవరి31,ప్రభాతవార్తః**
దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని వివిద కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.మంగళవారం మున్సిపల్ సమావేశం మందిరంలో సాదారణ సమావేశం జరిగింది.ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ భవానీనగర్ కాలనీలో భూగర్బ మురికి కకాలువ నిర్మాణానికి మున్సిపల్ సాదారణ నిధులు 2 లక్షలు, జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు కొరకు 25 లక్షలు,నర్సరీలో మొక్కలను పెంచుటకు 20 లక్షలు,ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేయుటకు,గ్రీన్ బడ్జెట్ నుండి 10 లక్షలు,కార్యాలయం రికార్డు గది ఏర్పాటు చేయుటకు 20 లక్షలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కొరకు 2 లక్షల 15 వేలు,గ్రావెల్ వేయుటకు 10 లక్షలు,లైమ్ పౌడర్ కొనుగోలుకు లక్ష రూపాయలతో పనులు చేయడానికి తీర్మాణాలు చేయడం జరిగిందన్నారు.కాలనీల్లో,బస్తీల్లో చేపట్టే అభివృద్ధి పనుల విషయంలో అధికారులు కఠినంగా ఉండాలని,నాణ్యతకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆమే సూచించారు.చేపట్టిన పనులు పూర్తిగా ప్రజలకు ఉపయోగపడే విదంగా చూడాలని,పనుల విషయంలో ఎవరు నిర్వక్ష్యంగా వ్యవహరించినా సహించేది లేదన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గతంలో ఉన్నడూ జరగని అభివృద్ధి పనులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయంలో చేపట్టడం జరిగిందన్నారు.కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు.కాలనీల్లో.బస్తీల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని,పని చేసే వారికి తమ మద్దతు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ స్వామి,డిఈఈ సుమతి,మేనేజర్ వెంకటేశం,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు కొత్త సురేఖ భాస్కర్ గౌడ్,నాగాయపల్లి సుజాత శ్రీనివాస్,కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్,మంగళపురి వెంకటేష్,సంపనబోలు స్వప్న హరిగౌడ్,గురువెళ్లి వెంకటరమణ,పాండాల అనురాధ యాదగిరిగౌడ్,వసుపతి రమేష్‌గౌడ్,రామారం శ్రీహరిగౌడ్,గోగుల సరిత, ముప్పు శ్రీలత,మాదిరెడ్డి పావనిరెడ్డి,మోర మౌనిక,కో ఆప్షన్ సభ్యులు వహిదా బేగం,వడియాల రజిని,షేక్ సాదుల్,సానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో శివ స్వాముల ఆందోళన

-తాండూరు-మహబూబ్‌నగర్ మార్గంలో స్థంభించిన రాకపోకలు
-ఇరు వర్గాలపై కేసు నమోదు :ఎస్ఐ అరవింద్


జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న శివ స్వాములు

**యాలాల జనవరి 31,ప్రభాతవార్త :**
యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చూరస్తాలో మంగళవారం సాయంత్రం శివ స్వాములు రాస్తారోకో ఆందోళక కార్యక్రమాన్ని చేపట్టారు.దీంతో తాండూరు,మహబూబ్‌నగర్ రహదారిలో వాహనాల రాకపోకలు స్థంభించాయి.అరగంటకు పైగా వాహనాలు రోడ్డుపై నిలవడంతో ప్రయాణికులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.దేవనూర్ గ్రామానికి చెందిన మెట్టినరేష్,అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తితో సోమవారం సాయంత్రం గొడవపడ్డారు.ఈ క్రమంలో శివస్వామి ధీక్షలో ఉన్న బోర్క నరేందర్ వారిని విడిపించి సముదాయించే యత్నం చేశాడు.దీంతో నరేష్ నరేందర్‌ను పక్కకు నెట్టి దూషించాడు.దీంతో నరేష్‌పై చర్యలు తీసుకోవాలని శివస్వామి నరేందర్ యాలాల పోలీసులకు పిర్యాదు చేశాడు.ఈ విషయమై నరేష్‌ను అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సాయంత్రం శివసాములు మూకుమ్మడిగాలక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ధర్నాకు దిగారు.నరేష్‌ను అరేస్ట్ చేయాలని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.సుమారు 200 మంది మూకుమ్మడిగా రోడ్డుపై భైటాయించడంతో సుమారు 30 నిమిషాలకు పైగా రోడ్డుపై ఎక్కడివాహనాలు అక్కడే నిలిచి ట్రాఫిక్ స్థంభించింది.దీంతో రంగంలోకి దిగిన ఎస్ఐ నరేష్‌పై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని స్వాములకు హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది.అనంతరం అందరూ యాలాల పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.అయితే యాలాలపిఎస్ సమీపంలో నరేష్ కనిపించడంతో శివస్వాములు నరేష్‌పై మూకుమ్మడిగా దాడి చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని అందరిని చెదరగొట్టారు.పరస్పర దాడులకు పాల్పడి నూసెన్స్ చేసిని ఇరువురుపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరవింద్ తెలిపారు.

## అంధత్వ నివారణే సర్కార్ ధ్యేయం: చైర్‌పర్సన్


ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు సంగీతా ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 31, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కంటివెలుగు కార్యక్రమం చేపట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాలులో నిర్వహిస్తున్న రెండోవిడత కంటివెలుగు శిబిరాన్ని మంగళవారం ఆమె కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. కంటివెలుగు 9వ రోజు 3వ వార్డు ప్రజలకు వైద్యులు నేత్రపరీక్షలు చేసి చైర్‌పర్సన్, కౌన్సిలర్ల చేతుల మీదుగా కళ్లజోళ్లను అందజేశారు. వందరోజుల పాటు కంటివెలుగు శిబిరాన్ని నిర్వహిస్తారని 18 సంవత్సరాలు పైబడిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దృష్టిలోపంతో ప్రజలు ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 54 లక్షల మందికి నేత్ర పరీక్షలు చేసి 50 లక్షల మందికి కళ్లజోళ్లు పంపిణీ చేస్తుందని ఆమె పేర్కొన్నారు. వైద్యులు ఫణీంధర్‌రెడ్డి, ఆప్తమాలజిస్ట్ శిరీష, పిహెచ్‌ఎన్ విమలరెడ్డి, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, దూసరి బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు వాకిటి ప్రవీణ్‌రెడ్డి, వరికుప్పల లింగస్వామి, జంగయ్య, ఎఎన్‌ఎం విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు లక్ష్మి, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్, జనవరి 31, ప్రభాతవార్త:**
రానున్న వేసవికాలంలో నీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వవార్డులోని ఇడబ్ల్యుఎస్‌కాలనీలో మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి నీటి పైపులైనును పరిశీలించారు. పైపులైను లీకేజీలకు, బోర్లకు మరమ్మత్తులు చేపట్టి నీటి సరఫరాను సక్రమంగా చేయాలని సూచించారు. వేసవికాలంలో వార్డు ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మాధవరెడ్డి పేర్కొన్నారు. సిహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యురాలు అబ్బగోని మీనాగౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్, వాటర్‌మాన్ హనుమాన్, స్థానికులు రమేశ్ తదితరులు ఉన్నారు.


ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో నీటి సమస్యపై సిబ్బందితో మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

## చౌదరిగూడలోని కాలనీలకు నీటి సరఫరా చేయాలి

-మిషన్‌భగీరథపై మంత్రి, అధికారుల నిర్లక్ష్యం తగదు: ఎంపిపి


చౌదరిగూడ విజయసాయినగర్‌కాలనీలో నీటి సమస్యను తెలుసుకుంటున్న ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 31, ప్రభాతవార్త:**
మిషన్‌భగీరథ పథకంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో పలు కాలనీల ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని పలు కాలనీలను ఆయన అధికారులతో కలిసి సందర్శించారు. కార్తీకేయ నగర్, డాక్టర్స్‌కాలనీ, విజయసాయినగర్ కాలనీల ప్రజలతో మాట్లాడిన ఆయన నీటి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీల్లో నీటి పైపులు ఏర్పాటు చేసినప్పటికి హైదరాబాద్ జలమండలి అధికారులు ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పజిహెచ్ ఎంసీలో ప్రజలకు ఉచితంగా నీటిని అందిస్తుండగా ఓఆర్‌ఆర్‌లోపలి గ్రామాల ప్రజల నుంచి నీటి పన్నులు వసూలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. చౌదరిగూడ పరిధిలోని 50 కాలనీలకు జలమండలి అధికారులు నీరు అందించడం లేదని పలుసార్లు ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేసినా స్పందన లేదని మేడ్చల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి మల్లారెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీల ప్రజలకు నీటిని అందించాలనే చిత్తశుద్ధి మంత్రికి లేదని ఎంపిపి విమర్శించారు. స్థానిక సర్పంచ్ భైరు రమాదేవి, జలమండలి డిఈ నిర్మల, ఏఇ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు కొమ్మిడి శోభారాణి, పంచాయతీ కార్యదర్శి గౌతమి, వార్డుసభ్యులు మంచాల సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, పలు కాలనీల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న సంపత్‌కు ఆర్థిక సహాయం



**తలకొండపల్లి జనవరి31,ప్రభాతవార్త :**
శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి కళ్యాణంలో భాగంగా రథోత్సవం తీస్తున్న సమయంలో తలకొండపల్లి గ్రామానికి చెందిన సంపత్ కుమార్ గాయపడడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అక్కడి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని చికిత్స పొందుతున్న సంపత్ కుమార్ తండ్రి రామకృష్ణకు 51వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అదే విధంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జల మహేస్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి సంపత్ కుమార్ పరామర్శించి తండ్రికి 5వేల రూపాయలను సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ తుమ్మ నర్సింహ్మ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి రవీందర్ యాదవ్,కాటిక నరేష్ ముదిరాజ్,శేఖర్ యాదవ్,మల్లేష్ యాదవ్,నరేష్,రవి యాదవ్,వార్డు మెంబర్,విఠల్ రవీందర్,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగూడ గ్రామ కార్యదర్శిగా గౌతమి

**ఘట్‌కేసర్, జనవరి 31, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ కార్యదర్శిగా గౌతమి బాధ్యతలు చేపట్టారు. దాదాపు ఆరు నెలల పాటు ఇక్కడ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శోభారాణిని జిల్లా కలెక్టర్ మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌కు బదిలీ చేశారు. అవుషాపూర్ గ్రామ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న గౌతమిని అధికారులు చౌదరిగూడ పంచాయతీకి పూర్తి స్థాయి కార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండి అధికారుల ఆదేశాలు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి గౌతమి తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి : వైస్ చైర్మన్


ఫిజియోథెరపి హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్

**నాగారం జనవరి31,ప్రభాతవార్త :** వైద్య సేవలను వ్యాపార దృష్టతో కాకుండా సేవదృక్పథంతో చేయాలని నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 13వ.వార్డు భవానినగర్‌లో మంగళవారం వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ఫిజియోథెరపీ హాస్పిటల్‌ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ...అపార అనుభవం కలిగిన వైద్యులతో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవాలను అందించాలన్నారు.అనంతరం హాస్పిటల్ నిర్వాహకులు వైస్ చైర్మన్‌కు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక,గంగాధర్,బాల చారి,బిక్షపతి గౌడ్,రాము నాయక్,రామకృష్ణా రెడ్డి,కాలనీవాసులు,పాల్గొన్నారు.

## వీఆర్‌ఏ చెన్నయ్య మృతి ..పలువురు సంతాపం

**తలకొండపల్లి జనవరి31,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామ సర్పంచ్ కుమార్ తండ్రి భకి చెన్నయ్య (80) వీఆర్‌ఎలు విధులు నిర్వహిస్తున్నారు.సోమవారం రాత్రి మృతి ఆయన మరణించడంతో మృతుని కుటుంబ సభ్యులను సర్పంచ్ కుమార్‌ను జాతీయ బిసి కమిషన్ మాజీ మెంబర్ టి. ఆచారి,బిజెపి నాయకులు,తలకొండపల్లి తహసీల్దార్ కృష్ణ,వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించి సానుభూతి వ్యక్తం చేశారు.ప్రభుత్వ పరంగా అంతక్రియలు నిమిత్తం 10వేల రూపాయలను కుటుంబ సభ్యులను తహసీల్దార్ అందజేశారు.ఈ కార్యక్ర మంలో రాంపూర్ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,వరలక్ష్మి రాజేందర్ రెడ్డి,మెదక్‌పల్లి సర్పంచ్ ధరణి శివ శంకర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ బాలవర్ధన్ ,బిజెపి నాయకులు పాండు ప్రసాద్, తలకొం డపల్లి ఉప సర్పంచ్ అనిల్ ,చంద్రధన ఉప సర్పంచ్ సుధాకర్ ,సింగిల్ విండో డైరెక్టర్ రఘువర్ధన్ రెడ్డి వివిధ పార్టీల నాయ కులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఉన్న స్థలంలోనే ఉండానివ్వాలి

- ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇంఛార్జీ చిన్నోళ్ల అనంతయ్య
- అభివృద్ధి పేరుతో అంబేద్కర్ విగ్రహాన్ని తీసివేయొద్దు

**షాద్‌నగర్, జనవరి 31, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ పాత జాతీయ రహదారి షాద్‌నగర్ ముఖ్యకూడలీలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఉన్న స్థలంలోనే ఉండానివ్వాలని ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇంఛార్జీ చిన్నోళ్ల అనంతయ్య డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని తీసివేయాలని ప్రభుత్వం, ఆర్‌అండ్ బి అధికారులు సన్నదమవుతున్నారని ఇలాంటి పనులను వెంటనే విరమించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహాన్ని షాద్‌నగర్ ముఖ్యకూడలీలో స్థాపించడానికి ఎంతో మంది మేధావులు, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విగ్రహాన్ని అక్కడ స్థాపించడం జరిగిందని అలాంటి విగ్రహాన్ని రోడ్డు వెడల్పు పనుల పేరుతో అక్కడి నుంచి తీసివేయాలని అనుకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్దమవుతామని ఆయన ఖారాకండిగా చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో అంబేద్కర్‌ను ఉన్న చోట నుంచి తీసివేయడానికి విలువలేదని ఆయన హెచ్చరించారు. ఇకనైనా ప్రభుత్వం ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే ఆలోచనలను విరమించుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. లేనిచో మరో ఉద్యమానికి సిద్దమవుతామని ఆయన అన్నారు.

## అంతిరెడ్డి గూడకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు

**-ఆశల పల్లకిలో రాజకీయ పార్టీల నాయకులు**

**-సంబరాలు జరుపుకున్న నాయకులు, గ్రామస్థులు**

**నందిగామ జనవరి31,ప్రభాతవార్త :** నాలుగేండ్ల నుండి సుదీర్ఘంగా ఎదురుచూసిన అంతిరెడ్డిగూడ, జంగోనిగూడ గ్రామస్థుల కళ నేరవెరింది.నందిగామ మండలంలో కొత్తగా ఏర్పాటైన అంతిరెడ్డి గూడ గ్రామ పంచాయతీకి 8వారాల్లోగా ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వానికి హైకోర్టు సోమవారం ఆదేశాల జారీ చేయడంతో ఇరు గ్రామాలు ఇటు అంతిరెడ్డి గూడ, జంగోని గూడ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.2020 సంవత్సరంలో కొత్తగా ఏర్పాటైన అంతిరెడ్డిగూడ పంచాయతీకి ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాలు చేస్తూ అంతిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ఎంబడి అంజియాదవ్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన,జస్టిస్ ఎన్.తుకారాంజీలతో కూడిన ధర్మాసనం విచారాణ చేపట్టింది.పిటిషనర్ తరుపు న్యాయవాది పోన్నం అశోక్ గౌడ్ వాదనలు వినిపిస్తూ కొత్తగా ఏర్పాటైన పంచాయతీకి నిబంధనల ప్రకారం 6 నెలలో సర్పంచ్ ఎన్నిక నిమిత్తం ఎన్నికలు నిర్వహించాలని వాధించారు.వాదనలను విన్న ధర్మాసనం కొత్తగా 8వారాలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించినట్లు విశ్వసనీయం సమాచారం నాలుగేండ్లుగా ఎదురు చూసిన అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీకి విముక్తి లభించడం పట్ల అంతిరెడ్డి గూడ,జంగోనిగూడ గ్రామాలకు చెందిన నాయకులు జంగ నర్సింలు యాదవ్,దేపల్లే కుమార్ గౌడ్,దేపల్లే శంకరయ్య గౌడ్,ఎంబడి అంజి యాదవ్,రామస్వామి గౌడ్,తదితరు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న మండల నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 31,(ప్రభాతవార్త):** షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల నాయకులు కలిశారు. మండల కేంద్రంలోని పద్మారం గ్రామ చౌరస్తాలో నూతనంగ ఏర్పాటు చేస్తున్న అంబెద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలను అధికారికంగ ఏర్పాటు చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆనాటి మహానీయుల వల్లనే నేడు అందరు సుఖసంతోశాలతో ఉన్నారని ఆయన అన్నారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు సహాకరించాలని ఆయన తెలిపారు. విగ్రహాల ఏర్పాటుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు, వెంకటేష్, రాములు, బాల్‌రాజు, శివమౌళి, నర్సింగరావు, రాంచంద్రయ్య, నర్సింహులు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌కే సాత్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ దండు

**నందిగామ జనవరి31,ప్రభాతవార్త :** ప్రజావ్యతిరే విధానాల అవలంబిస్తున్న బిఆర్ఎస్=బిజెపి పార్టీల దగకోరు పాలనకు చెక్ పెట్టెందుకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ జేపి దర్గాలో ఏర్పాటు చేసిన సబ్‌కే సాత్ ఐక్యత సమావేశానికి నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు,భారీ సంఖ్యలో తరలివెళ్లారు.కాంగ్రెస్ జిందాబాద్=వీర్లపల్లి శంకర్ నాయకత్వం వర్ధిల్లాలంటూ కార్యకర్తలు జన సంద్రంలా తరలివెళ్లారు.తరలివెళ్లిన వారిలో ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,చంద్రపాల్ రెడ్డి,మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,జిల్లా కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్ నాయకులు సూక్య నాయక్, పాత్లవత్ శ్రీను నాయక్,పసుల బుచ్చయ్య,సాములయ్య,అబ్దుల్ గని,చించోటి కృష్ణ గౌడ్,బి.కృష్ణా రెడ్డి,బి.జంగయ్య గౌడ్,టి.జంగయ్య,బి.నర్సింలు,అంజి యాదవ్,ప్రభు, సీతారాం, సి.మల్లేష్, సత్తయ్య,తదితరులున్నారు.

## ఆధార్ అనుసంధానం తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఒ ప్రవల్లిక

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 31,(ప్రభాతవార్త):** గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు తప్పని సరిగా ఆధార్ కార్డు నెంబర్‌లను తప్పని సరిగా అనుసందానం చేయాలని ఏపిఒ ప్రవల్లిక అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామ స్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీల వద్ద నుంచి ఆధార్ కార్డు నెంబర్‌లు సేకరించి ఆన్‌లైన్‌లో అనుసందానం చేయాలని తెలిపారు. అలాగె గ్రామంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీలలో మొక్కలు పెంపకం పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు అక్ష్మారెడ్డి, వినోద్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు లింగంగౌడ్, లక్ష్మయ్య, హన్మంత్‌రెడ్డి, రాషోద్దిన్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### నాగారం సెరినిటీ పాఠశాలలో హనుమాన్ చాలీసా కంఠస్థ పోటి

**నాగారం జనవరి31,ప్రభాతవార్త :** ఆనందంతో హనుమాన్ చాలీసాను చదివితే మనోధైర్యం కలుగుతుందని సెరినిటి పాఠశాల ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెరినిటి పాఠశాలలో మంగళవారం హనుమాన్ చాలీసా కంఠస్థ పోటిని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...రామచరిత మానస్ అనే గ్రంథము వ్రాసిన తులసి దాసుకు హనుమంతుని దర్శనం జరిగిన పిదప ఆనందంలో హనుమాన్ చాలీసా ఆలపించారని తెలిపారు.హనుమంతుని స్మరించటం వలన బుద్ధి బలం,యశస్సు,ధైర్యం,నిర్భయత్వం కలుగుతాయన్నారు.అంతేకాకుండా మంచి ఆరోగ్యంతో పాటు వాక్సుద్ధి ,సాధ్యం కాని పనులు సాధ్యమగుల మున్నగునవి కలుగునని తులసి దాసు ఒక ద్విపదలో చెప్పారని పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు.అనంతరం హనుమాన్ చాలీసా కంఠసనత పోటీలో పాల్గొన్న 9వ.తరగతి చెందిన బారిక్ అషిశ్ కుమార్‌కు మొదటి బహుమతిని,రెండవ బహుమతిని కమలేష్ కుమార్, మూ డవ బహుమతిని జి.జ్యోతిక గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు,విద్యార్థులు,పాల్గొన్నారు.



# ఘనంగా చిరుధాన్యాల దినోత్సవం



రాంనుంతల గ్రామంలో ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయధికారులు



మొయినాబాద్ రైతువేధికలో చిరుధాన్యం దినోత్సవం

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, జనవరి31, ప్రభాతవార్త:** చిరుధాన్యం పట్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరు ధాన్యం సంవత్సరంగా పాటిస్తున్నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. చిరుధాన్యాలు పోషకాలను అందించడమే కాకుండా సాగులో ఎన్నో లాభాలు కల్గి ఉంటాయని వారు పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామంలో మంగళవారం వ్యవసాయాధికారులు రోడ్ షో నిర్వహించారు. అనంతరం స్థానిక రైతు వేదిక సమావేశ మందిరంలో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. గ్రామ సర్పంచ్ సోన శ్రీనునాయక్, ఎంపిటీసిలు సరితపంతునాయక్, రైతు బంధు సమన్వయ సమితి మండల కన్వినర్ నిట్టనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ చిరుధ్యానాల సాగుపట్ల రైతులు మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు రాగులు, కొర్రలు, జొన్నలు, సజ్జలు, సామలను రోజూ తీసుకునే ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి కావల్సిన పోషకాలు మెండుగా లభిస్తాయని పేర్కొన్నారు. వీటి మూలంగా మాంసకృత్తులు, పీచు పదార్థాలు అందడమే కాకుండా మధుమేహం, రక్తపోటు వంటి రోగాల బారిన పడకుండా అరికట్టవచ్చని చెప్పారు. అంతేకాకుండా సాగులో నీటి వినియోగ శాతం తక్కువగా ఉండి పంట దిగుబడి అధికంగా వస్తుందని వారు వివరించారు.మారుతున్న జీవన విధానంతో చిరుధాన్యాలను ప్రజలు ఎక్కువగా వినియోగించడానికి ఆసక్తి చూపుతున్నారని, దీం తో రైతులకు లాభదాయకంగా మారుతుందని తెలిపారు. చిరుధాన్యం సాగులో మెలుకువలు, అనుమానాల నివృ త్తులను తొలగిండంతోపాటు సలహాలు, సూచనలను అందించేందుకు వ్యవసాయ శాఖ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

**మొయినాబాద్ మండలంలో**

**మొయినాబాద్,జనవరి 31, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల రైతువేధికలో మంగళవారం ఘనంగా జాతీయ చిరుదాన్యాల దినోత్సం నిర్వహించారు, మండల వ్యవసాయ అధికారిణి రాగమ్మ ఆధ్వర్యంలో రైతువేధిక నందు జాతీయ ఆహార భద్రత మిషన్ అంతర్జాతీయ చిరుదాన్యాల సంవత్సరము 2023 చిరుదాన్యాల పంటలు మిలెట్ ఫెస్టీవల్ మరియు రైతులందరితో కలిసి రోడ్డు షో నిర్వహించడం జరిగింది, ఈ కార్యాక్రమం ద్వార రైతులకు చిరుదాన్యాల సాగు మరియు చిరుదాన్యాల వాడకం పై అవగాహన కల్పించడం జరిగింది, అనంతరం రైతులతో మండల వ్యవసాయ అధికారిని రాగమ్మ మాట్లాడుతూ చిరుదాన్యాలతో మంచి లాభసాటి వ్యవసాయం చేయోచ్చని. చిరుదాన్యాలతో వ్యవసాయ పెట్టబడి తక్కువగా ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఏఈవో కుమార్, సునీల్, రైతులు తధితరులు పాల్గోన్నారు.

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి జనవరి31,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరం 2023 సందర్భంగా వెల్జాల్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ రైతు సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్,ఎఒ శిరీష, సమక్షంలో మిలెట్స్ పైన రైతులకు కల్టివేట్ చేసే పద్ధతి ఏ పొలాలలో పండుతాయి.ఎంత వర్షపాతం అవసరం,ఫుడ్ ప్రాసెసింగ్ మార్కెటింగ్ ,సబ్సిడి,మిలెట్స్ ఆహారంగా తినడం వల్లా కలిగే లాభాలు,వీటిపైన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్,విష్ణువర్ధన్ ,యాదయ్య, రాజు,శ్రీశైలం యాదవ్,హరి మోహన్ రెడ్డి,యాదగిరి,సజ్జు పాషా,మల్లేష్,ఆంజనేయులు,రాంరెడ్డి,రవి,పరందములు,యాదయ్య,మస్క వెంకటయ్య,కృష్ణయ్య,బాల్ చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్ మండలంలో**

**కొత్తూర్, జనవరి 31, ప్రభాతవార్త :** అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూర్ మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామ రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత లాభాలు, మానవ జీవితంలో ఆరోగ్యపరంగా చిరుధాన్యాల పోషించే ముఖ్య పాత్ర గురించి వ్యవసాయ సంచాలకులు రాజారత్నం రైతులకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలలో ఉండేటటువంటి పోషకాలు ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తాయన్నారు. చిరుధాన్యాల సాగువైపు రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయాధికారి గోపాల్ తెలిపారు. ఈవిషయంలో కోఆర్డినేటర్ల సలహాలను తీసుకుని వాటిని పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజయ్‌నాయక్, ఉపసర్పంచ్ శ్రీరాములు, లింగంనాయక్, మండల రైతుబంధు కోఆర్డినేటర్ కృష్ణయ్య, గ్రామ రైతుబంధు కోఆర్డినేటర్లు ఇంద్రసేనారెడ్డి, కృష్ణయ్య, శేఖర్, భీమయ్య, కృష్ణ, ఏఈవో దీపిక, రైతులు జంగయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.



వెల్జాల్ గ్రామంలో చిరుధాన్యాల దినోత్సవం ర్యాలీ



అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవ వేడుకలు

# అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కెసిఆర్ పాలన

**-కూరగాయల మార్కెట్ నిర్మాణానికి రూ. 2 లక్షలు మంజూరు**

**యాచారం, జనవరి 31 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర మంగళవారం 10వ రోజు మండలంలోని గునగల్, గడ్డమల్లయ్య గూడ గ్రామాల్లో కొనసాగింది. యాత్ర సందర్భంగా ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టినట్లు తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడానికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికే ప్రగతి నివేదన యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. సీసీ రోడ్లు, బిటి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, మిషన్ భగీరథ తాగు నీటి పైప్‌లైన్లు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ తదితర పనుల కోసం రూ. 37.89 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. కూరగాయల మార్కెట్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, ఎరుకలి సంఘ భవనానికి రూ. 2 లక్షలు, కుమ్మరి సంఘ భవనానికి రూ. 5 లక్షలు, ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రతి నెలా సుమారు 337 మందికి ఆసరా పెన్షన్ల కోసం రూ. 7.38 లక్షలు, రైతుబంధు ద్వారా 1159 మంది రైతులకు రూ. 1.69 కోట్లు, రైతు భీమా పథకం కింద 13 మ ంది రైతులకు దాదాపు రూ. 65 లక్షలు, సీఎం సహాయనిధి పథకం నుండి 27 మందికి రూ. 14.31 లక్షలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద 71 మందికి దాదాపు రూ. 56.28 లక్షలు, 147 మందికి కెసిఆర్ కిట్‌లను ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. గత 10 సంవత్సరాల క్రితం చిన్నతూండ్ల గ్రామం ఎలా ఉండేదో ప్రస్తుతం ఎలా ఉన్నదో ప్రజలు పరిశీలన చేయాలన్నారు. గ్రామంలో డ్రైనేజిలు, సీసీ రోడ్లు, ముదిరాజ్, యాదవ సంఘ భవనాలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లు నిర్మాణం చేయాలని ఆయా సంఘాల నాయకులు ప్రశాంత్‌కుమార్‌రెడ్డిని కోరగా తక్షణమే ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో మాట్లాడి నిర్మాణాలను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు అచ్చన మల్లిఖార్జున్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాను ఓట్ల కోసం పాదయాత్ర చేస్తున్నానని ప్రతిపక్షాలు, కొందరు ఓర్వలేని నాయకులు ఆరోపిస్తున్నానని, తాను మాత్రం ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మాత్రమే ప్రగతి నివేదన యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. గడ్డమల్లయ్యగూడ గ్రామంతో యాచారం మండలంలో ప్రగతి నివేదన యాత్ర ముగిసి నేటి నుండి మంచాల్ మండలంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కాశమళ్ల ఇందిర శ్రీనివాస్, ఉపసర్పంచ్ అచ్చన భాష, గ్రామశాఖ అధ్యక్షుడు అచ్చన రమేష్, వార్డు సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, కొత్తపల్లి ఎంపిటిసి సమతమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, అండాల గణేష్, నాయ కులు రాజు నాయక్, ఓరుగంటి యాదయ్యగౌడ్, బ ంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.



గునగల్‌లో ప్రగతి నివేదన యాత్రలో పాల్గొన్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

## దేవాలయాలు ధర్మాన్ని నేర్పిస్తాయి

**-బుగ్గోనిగూడ శివాలయంలో పూజలు చేసిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్**



బుగ్గోని గూడలో రెండవరోజు పూజల్లో పాల్గొన్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య

**నందిగామ జనవరి31,ప్రభాతవార్త :** దేవాలయాలు మనకు ధర్మాన్ని నేర్పిస్తాయని,సమాజంలో ఉత్తమంగా జీవించాలంటే ప్రతి రోజు దేవాలయాన్ని సందర్శించాలని నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య అన్నారు.మంగళవారం నందిగామ మండలం బుగ్గోనిగూడలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లోక కళ్యాణం కోసం శివుని రూపంలో భగవంతుడు అవతరించారన్నారు.భక్తి మార్గం ద్వారానే ముక్తి మార్గం లభిస్తుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు.రెండవ రోజు మంగళవారం ప్రధాన కళష స్థాపన,రుద్ర హోమాలు,యంత్ర హారతి,మంత్ర పుష్పం వంటివి వేద బ్రాహ్మణలచే ఘనంగా నిర్వహించారు. బుధవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవాలుంటాయని ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని బుగ్గోని గూడ భక్త కమిటీ బృందం తెలిపారు.ఈ వేడుకల్లో బండి రాజు ,సాలయ్య,బుగ్గ నర్సింహ్మా, రెడ్డమోని శేఖర్,చేగూరు మాజీ సర్పంచ్ గురురాజరావు,అన్నదాన ప్రభువు బండి బుచ్చయ్య,బండి రమేష్ బుగ్గ శ్రవణ్,బండి మల్లేష్,బుగ్గ రవి, జి.రాంచెంద్రి,నరేందర్,అనిల్,భాస్కర్,అనంతయ్య,కృష్ణ, శ్రీనివాసులు,ఆంజనేయులు,జాంగారి,రాములు,గ్రామస్థులు,భక్తులు,పాల్గొన్నారు.


## 53యేళ్ల నాటి ఉపాధ్యాయులకు సన్మానం



పూర్వ విద్యార్థుల చేత సన్మానం పొందిన ఉపాధ్యాయులు, చిత్రంలో నాటి విద్యార్థులు ఉన్నారు.

**ఆమనగల్లు, జనవరి31, ప్రభాతవార్త:** పది కాదు ఇరువై కాదు దాదాపు 53ఏళ్ళ నాటి విద్యాభోదన చేసిన గురువులను ఒకచోటికి చేర్చి సన్మానించారు నాటి బాల్యమిత్రులు. కడ్తాల మండలం ముద్విన్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1969-70 విద్యా సంవత్సరంకు చెందిన హెచ్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. నాటి బ్యాచ్‌లోని మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన మశ్చేంధర్‌రెడ్డి వైద్య విద్యనభ్యసించి అమెరికాలో స్థిరపడిపోయాడు. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి శ్రీకారం చుట్టిన ఆయన చిన్ననాటి బాల్యమిత్రులను ఒకే వేదిక మీదకి తీసుకురావడమే కాకుండా నాడు విద్యాభోధన చేసిన ఉపాధ్యాయ బృందం ఎస్. రఘుమారెడ్డి, కె. మోహన్‌రెడ్డి, టి. భగవాన్‌రెడ్డి, కె. సత్యనారాయణలను పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆహ్వానించి సత్కరించారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాటి జీవిత జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందంగా గడిపారు. కాగా 5దశాబ్దాల తరువాత గురువులను, నాటి బాల్యమిత్రులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మశ్చేంధర్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలు జీవితంలో ఎప్పటికీ మధుర క్షణాలుగా స్థిరస్థాయిగా మిగిలిపోతాయని బాల్యమిత్రులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సింహ్మా, పర్వతాలు, శేఖర్‌రెడ్డి, విక్కి రాంరెడ్డి, నర్సిరెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్‌కు ఘన సన్మానం



నూతన చైర్మెన్‌ను సన్మానిస్తున్న నాయకులు

**శంకర్‌పల్లి, జనవరి 31, ప్రభాతవార్త :** ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్ మారేపల్లి పాపారావును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్, శ్రీధర్, శరత్, బాబు, అజర్, శంకర్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ రఘునందన్‌రెడ్డి, నాయకులు రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

**-పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజేష్**

**చేవెళ్ళ, జనవరి 31, ప్రభాతవార్త :** ఈ నెల 3వ తేదిన జరిగే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజేష్ అన్నారు. కేజీ టూ పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్యకు సిఎం కేసిఆర్ నిధులు కేటాయించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఐదు నుండి ఆరు శాతం నిదులు మాత్రమే కేటాయిస్తుందని, సిఎం విలాసాలకు వేల కోట్ల రూపాయలను కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలకు కనీసం టాయిలేట్స్ లేని దుస్థితిని తీసుకొచ్చారన్నారు. విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తుందన్నారు. 3500 కోట్ల స్కాలర్‌షిప్స్ పీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీంతో ప్రవేటు సంస్థలు యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి తీసుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు కోజ్జంకి జైపాల్, డివిజన్ కార్యదర్శి బోజ్జ శ్రీకాంత్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు-మనబడి ద్వారా పాఠశాలల సమస్యలన్నీ పరిష్కారం : ఎంపిపి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ




హాజరైన సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయాశాఖల అధికారులు

**శంకర్‌పల్లి, జనవరి 31, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండలంలోని పాఠశాలల్లో, డ్వాక్రా, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారంశంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... పాఠశాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెంటనే ఆయా కేంద్రాల్లో మంచినీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణ కల్పిస్తామన్నారు. కాగా మండలంలో అనేక గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని,వాటిని పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. రైతుబీమా విషయంలో రైతులకు, వారి కుటుంబాలకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రైతుల పొలాల మధ్య వెంచర్లు ఏర్పాటు చేయడం వల్ల అవతలి వైపు ఉన్న రైతులు తమ పొలాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మీసేవా కేంద్రాల్లో ప్రజల వద్ద నిర్వాహకులు ఇష్టానుసారంగా రూపాయి వసూలు చేస్తున్నారని, మహారాజ్‌పేట్ సర్పంచ్ దోసాడ నరసింహ్మారెడ్డి, గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్‌లు సభ దృష్టికి తెచ్చారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య అధికంగా ఉందని పలు గ్రామాల సర్పంచులు తెలిపారు. గోపులారం గ్రామంలో వైర్లు తెగిపడి గంటల అవుతున్న వాటిని మరమ్మతు చేసే వారే లేరని వాపోయారు. విద్యుత్ అధికారులకు, లైన్‌మెన్‌కు, హెల్పర్‌కు ఫోన్‌చేసిన స్పందించడం లేదని ఆ గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస ఆగ్రహం వ్యక్తం చేశారు. 30,40 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ తీగలు జీర్ణమైపోయాయని, వాటిని వెంటనే తొలగించి కొత్తవి వేయాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని సర్పంచులు సభలో తెలిపారు. ఇరుక్కుంట తాండ గ్రామంలో రెండు నెలల నుండి మిషన్ భగీరథ నీరు నిలిచిపోయాయని గ్రామ సర్పంచ్ సంతోషిశంకర్‌నాయక్ తెలిపారు. ఎన్ఆర్‌జీఎస్ పనులు చేసిన ఇంతవరకు బిల్లులు రాలేదని సర్పంచులు వాపోయారు. గ్రామాల్లో ఇంటి పన్నులు, ఇతర పనులు 100శాతం వసూలు చేయాలని ఎంపీవో గీత తెలిపారు. అనంతరం సభలో ఏఎంసీ చైర్మెన్ పాపారావును ప్రజాప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. ఈసమావేశంలో ఎంపీడీవో వెంకయ్య, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ జగన్‌రెడ్డి, శంకర్‌పల్లి ఏఎంసీ చైర్మెన్ ఎం.పాపారావు, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు రేవతి, సత్యజ్యోతి, ఏపీవో నాగభూషణం, ఏపీఎం భీమయ్య, పశువైద్యాధికారి డాక్టర్ జయసుధ, పీఆర్ ఏఈ యుగందర్‌రాజు, మండల ట్రాన్స్‌కో అధికారి దుర్గాప్రసాద్, సూపరిండెంట్ రవీందర్, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతి పత్రం**



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతి పత్రం అందజేసిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లీ దేవేందర్


**చేవెళ్ళ, జనవరి 31, ప్రభాతవార్త**

అంగన్‌వాడి టీచర్‌ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లీ దేవేందర్ అన్నారు. మంగళవారం అంగన్‌వాడి టీచర్‌ల సమస్యలు పరిష్కరించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లీ దేవేందర్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లీ దేవేందర్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్‌లు పనిచేస్తున్నారని, వారికి ఏలాంటి ఉద్యోగ భద్రత లేదన్నారు. 2017 నుండి టిఏ,డిఎలు ఇవ్వడంలేదన్నారు. 2022 మే నెలకు అంగన్‌వాడీ ఉద్యోగులకు 1972 గ్రాట్యుటి చట్టం వర్తింపజేయాలని సుప్రిం కోర్టు జడ్జిమెంట్ ఇంచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు.పలు సమస్యలు అంగన్‌వాడీ టీచర్‌లు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్‌హెచ్‌టిఎన్ యాప్ రద్దు చేయాలని, చేవెళ్ల నియోజకవర్గంలోని అంగన్‌వాడీ సమస్యలను చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున అందోళన ఉదృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ప్రాజెక్టు సలహదారురాలు వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన, శంకర్‌పల్లి మండల అద్యక్షురాలు బాగ్యమ్మ, కార్యదర్శి ప్రేమలత తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు పట్టాలు ఇవ్వాలని జెసికి మెమొరాండం

**యాచారం, జనవరి 31 ప్రభాతవార్త**

ఓంకారేశ్వర దేవాలయం పేరు రద్దు చేసి రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ తిరుపతయ్యకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ మండలంలోని సింగారం రెవిన్యూ పరిధిలోని తాటిపర్తి, కుర్మిద్ద, నందివనపర్తి గ్రామాల్లో సుమారు 600 మంది రైతులు నాలుగు తరాలుగా సాగు చేస్తున్న రక్షిత కౌలుదారు చట్టప్రకారం 1950 సంవత్సరంలో 37ఏ సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. అనంతరం 38ఈ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉండగా అది ఇవ్వకుండా 1953 సంవత్సంలో తప్పుడు పత్రాలు సృష్టించి ఓంకారేశ్వర దేవాలయం పేరు రికార్డులో రాశారన్నారు. అప్పటి నుండి రైతుల దగ్గర కౌలు వసూలు చేస్తున్నారన్నారు. దేవాలయం పేరు మీద ఈనాం కానీ రిజిస్ట్రేషన్ లేదన్నారు. ఓంకారేశ్వర దేవాలయం పేరు రద్దు చేసి రైతులకు రక్షిత కౌలుదారు చట్టం ప్రకారంగా పట్టాలు చేయాలని మెమొరాండంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కె. భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, ప్రజా సంఘాల జిల్లా నాయకులు యాదయ్య, సామేల్, జగదీష్, నర్సింహ, రాములు, సురేష్, బుగ్గరాములు, మల్లేష్, యాదయ్య, రవి పాల్గొన్నారు.



జెసి తిరుపతయ్యకు మెమొరాండం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

## మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు



**పరిగి జనవరి31,ప్రభాతవార్త :** మున్సిపాలిటీ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పరిగి మున్సిపల్‌లో పరిధిలో గల కోర్నడ రహదారి ఏరియాలో మిషన్ భగిరథ పైప్ లైన్ లీక్ అవడంతో దగ్గరుండి మరమ్మతు పనులను జెసిబి సహాయంతో చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషన్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పట్టణ ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటుమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీంద్ర, పురపాలక మేనేజర్ నరేష్ కుమార్, సంపత్ కుమార్, మిషన్ భగిరథ సిబ్బంది, మహిపాల్, పురపాలక సిబ్బంది, పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



**పరిగి జనవరి31,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పరిగి మండలం తోండపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కేంద్రాన్ని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రెండువ విడత కంటి వెలుగుకు విశేష స్పందన లభిస్తుందని ప్రతి ఒక్కరూ కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్, నాయకులు జాక్ రవి, తదితరులు పాల్గొన్నారు.

### ఆపదలో ప్రభుత్వ ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే

ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వ ఆర్థిక సహాయం అందజేస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెన్నయ్య వచ్చిన 5లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్, కుల్కచర్ల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజు, పాల్గొన్నారు.

## విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సన్మానం



రాష్ట్ర స్థాయి త్వైకాండో పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శాలువా కప్పి సత్కరించిన అభినందనలు తెలిపిన చైర్మన్ కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్థాయి త్వైకాండో క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను పోచారం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ శాలువాతో సత్కరించారు. ఇటీవల ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీ నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 12, త్వైకాండో పోటీలు జరిగాయి ఈ పోటీల్లో పోచారం మున్సిపల్‌కు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారు. మున్సిపల్ పరిధిలోని యంనంపేట్ టైగర్ క్లబ్ విద్యార్థులు ఎం. పూజ, ఈశ్వర్‌లు గోల్డ్ మెడల్ సాధించగా జి. వరుణ్ వెండి పతకాన్ని, పి. సుధీర్ గౌడ్ కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. విజేతలతో పాటు కోచ్ శివకుమార్, పవన్‌లకు చైర్మన్ బి. కొండల్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు మాజీ ఉప సర్పంచ్ ఎ. బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గండిపల్లిశేఖర్, మెట్టు రాజు యాదవ్, చౌదరిపల్లి నర్సింహ, త్వైకాండో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు లిస్టులో జరిగిన పొరపాట్లను సరిచేయండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్, జనవరి31, ప్రభాతవార్త :** ఓటరు లిస్టులో జరిగిన పొరపాట్లను సరిచేయాలంటూ బొంరాస్‌పేట్ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తహసీల్దార్ షర్మిలకు వినతిపత్రంను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఓటరు లిస్టులో జరిగిన ఒకరి పేరు రెండు బూత్‌లలో రావడం, ఊరులో ఉండే ఓటరు పేరు తాండలో రావడం, తాండలో ఉన్న వారి పేరు ఊరులో ఉన్న ఓటరు లిస్టులో రావడం వంటి పొరపాట్లను సరిచేయాలన్నారు. ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని వారు తహస్దీర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నర్సిములు గౌడ్, వెంకట్‌రాములు గౌడ్, రాజేష్‌రెడ్డి, దేశ్యానాయక్, నర్సింహ నాయుడు, మల్లేషం, భీమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

**కొందుర్గు, జనవరి 31, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టే సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పంచాయతీ సభ్యురాలు లింగాల అంజమ్మ శరణప్పగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే కొత్త కాలనీ ప్రజలకు ఎంతో సౌకర్యం అవుతుందన్నారు. నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్థుల తరపున ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రెడ్డి నర్సింలు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చేగూరి భూపాల్‌రెడ్డి, నాయకులు శ్రీశైలం, రాంచంద్రయ్య, బాలకృష్ణయ్య, శివసాయి, యాదిరెడ్డి, మల్‌రెడ్డి, గోపాల్, యాదయ్య, రెడ్డి మల్లికార్జున్, బుచ్చిరెడ్డి, పవన్ గౌడ్, సిద్దూ, గోపయ్య, కరుణాకర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పంచాయతీ సభ్యురాలు అంజమ్మగౌడ్

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచండి : ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



తోర్మామిడి గ్రామంలో వీధులో పర్యాటిస్తున్న వికారాబాద్ ఎమెల్యే మెతుకు అనంద్

**కోట్‌పల్లి జనవరి 31, ప్రభాతవార్త;** గ్రామ పరిశుభ్రత ను నిర్వీర్యం చేయరాదు అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మంగళవారం నాడు బంట్వారం మండల పరిధిలోని తొర్మామిడి గ్రామంలో మీతోనే నేను కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. తొర్మామిడి గ్రామానికి పల్లె దవఖాన కోసం గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, అందుకు కృషి చేస్తామన్నారు. తొర్మామిడి గ్రామంలో 10 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, కొత్త క్లస్టర్ గా ఏర్పాటు చేసి, రైతు వేదికను మంజూరు చేయాలని, వ్యవసాయ శాఖ అధికారితో మాట్లాడారు. గ్రామంలో బీపీ, షుగర్ ఉన్నవారిని గుర్తించి, వారికి (ఎన్‌సీడి) నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ కిట్స్ అందించాలని, ప్రజలు వాటిని వాడుతుండాలన్నారు. మరియు గర్భవతులకు న్యూట్రిషన్ కిట్స్ అందించాలన్నారు. గ్రామంలో 666, మందికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఫింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తొర్మామిడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ 4, పాఠశాలలు మన ఊరు మనబడిలో ఎంపిక చేసి, వాటి పునరుద్ధరణకు ఒక కోటి ఎనభై లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని పాడు బడ్డ ఇండ్లు, పెంటకుప్పలు మరియు పిచ్చిమొక్కలు తొలగించి, గ్రామాన్ని ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేస్తూ... గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో ప్రతి రోజు గ్రామపంచాయతీ సిబ్బంది వార్డులలోకి వెలుతూ..చెత్త సేకరించాలన్నారు. గ్రామంలో థర్డ్ వైర్ ఏర్పాటుచేసి, గ్రామంలో ఉన్న ఇనుప స్తంభాలు తొలగించాలని, గ్రామంలో మరియు పంటపొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయాలని, ప్రజలకు విద్యుత్ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ వారిని ఆదేశించారు. గ్రామంలోని వార్డులలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇచ్చి, 9వ వార్డు మరియు గ్రామ ప్రజలకు సరిపడా నీటిని అందించాలని, త్రాగునీటిలో బ్లీచింగ్ పౌడర్ కలపాలని, మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు, లీకేజీల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కారం చేయాలని మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ప్రతి నెల 1, 11, 21వ తేదీలలో మిషన్ భగీరథ త్రాగునీటి ట్యాంకులు కచ్చితంగా శుభ్రం చేయాలన్నారు, ప్రజలు మిషన్ భగీరథ మంచినీరు త్రాగేలా అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు, ప్రజలు నల్లాలకు చెర్రలు తీయకూడదని సూచించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులకు డబ్బులు వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో బహిరంగ మలమూత్ర విసర్జను నిర్మూలించాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని వాడుకలో తెవలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతు భీమా పథకం ద్వారా తొర్మామిడి గ్రామంలో ఇప్పటివరకు 14, మందికి రూపాయలు డెబ్బై లక్షలు అందించడం జరిగిందన్నారు. రైతుబంధు పథకం ద్వారా 21, కోట్లు అందించడం జరిగిందన్నారు. పశు వైద్యశాఖ వారు ఎల్లప్పుడూ..అందుబాటులో ఉండి పశువులకు కాలానికి అనుగూణంగా మందులు అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించాలన్నారు. అనంతరం తొర్మామిడి గ్రామంలో మంజూరైన 18, కల్యాణలక్ష్మి ,షాదీముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ నిరసన సెగ



ఎమ్మెల్యే మెతుకు అనంద్ పర్యటిస్తున్న అడ్డుకుంటున్న కాంగ్రెస్, బీఎస్పీ, పార్టీల శ్రేణుల దృశ్యం

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు రాకముందే ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి బిఆర్ఎస్ పార్టీపై సమర శంఖారవం పూరించాయి. అధికారం పార్టీ కార్యక్రమాలను అడ్డుకొని ప్రజల్లో ఎండగట్టే ప్రయత్నం చేస్తుంది. ఇందులో భాగంగానే బంట్వారం కేంద్రంలోని మంగళవారం నాడు బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు అధికారి పార్టీ కార్యక్రమానికి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులను ముందస్తు అరెస్టు చేసి బంట్వారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకులను అరెస్టు చేయడంతో కాంగ్రెస్, బీఎస్పీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న అందోళన చేపట్టారు. బంట్వారం, తోర్మామిడి గ్రామాలల్లో కాంగ్రెస్ బీఎస్పీ, పార్టీలకు మంచి పట్టు ఉంది. గత నాలుగు సంవత్సరాలు నుంచి వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ పెద్దగా అభివృద్ధి చేయలేదని తమ గ్రామాలల్లో పర్యాటించవద్దని కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల నాయకులు నిరసన తెలియజేయడానికి పతక రచన చేశారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందడంతో వారు ముందస్తు ఆరెస్టు చేశారు. దీంతో రెండు గ్రామాలల్లో హైడ్రామాతో పాటు ఉద్రిక్త పరిస్థితి నెలకోంది. గ్రామాలల్లో అభివృద్ధి చేయడం మరిచి నిధులు ఇవ్వకుండా మీతోనే నేను అంటూ గ్రామాలల్లో టైంపాస్ చేస్తు ప్రజాదానాన్ని పోలీసులు, అధికారుల సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు కుడా ఎమ్మెల్యేకు వత్తుసు పలుకుతున్నారని మండిపడ్డారు. మాగ్రామానికి కేవలం రెండు సార్లు మాత్రమే వచ్చుడాని మొదటి సారి వచ్చిన్నపుడు ఇచ్చిన హామీలు ఒకటి కుడా నేరవెర్చలేదని దళితబందు కుడా తన వెంట ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఇచ్చాడని తప్ప ఆర్హులైన వారిని గుర్తించడం లేదని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చేప్తామని మండిపడ్డారు. అరెస్టు చేసిన వారిలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు వీరేశం, యూత్ కాంగ్రెస్ ప్రెసెడెంట్ ఇసాక్, వర్కింగ్ ప్రెసెడెంట్ యూసుఫ్, అరుణ్, నరేష్, యాకుభ్, బీఎస్పీ, పార్టీ ప్రెసెడెంట్ బాబా, తదితరులు ఉన్నారు.

# కుర్చీ దిగేదెలే..

**-పార్టీ ప్రతిష్టకు దెబ్బతీయనివ్వం..**

**-వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల**



వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లుతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల

**వికారాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** మున్సిపల్ పీఠం ంచి దిగేది లేదని, 5 సంవత్సరాలు తానే మున్సిపల్ చైర్ పర్సన్‌గా కొనసాగుతానని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ మున్సిపల్ అవిశ్వాసం విషయమై కోర్టుకు వెళ్లగా... కోర్ట్ స్టే ఇవ్వడంతో మంగళవారం నాడు వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం పాటుపడి ఉంటా మని, ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మున్సిపల్ గైడ్ లైన్స్ ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం 2019 యాక్ట్ ప్రకారం మూడు సంవత్సరాలు ఉన్న అవిశ్వాసంను 4 సంవత్సరాలు పొడిగించారని గుర్తు చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల గవర్నర్ ఆమోదం పొందలేదని బుధవారం జరిగే అసెంబ్లీ లో బిల్ పాస్ అవుతుందని ఆశ బావం వ్యక్తం చేశారు. దీన్ని కొందరు పని గట్టుకొని అవిశ్వాసం పెట్టడం సమంజసం కాదన్నారు. కోర్టు స్టే ఫిబ్ర వరి 21 వరకు ఉందని, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు, కేటీఆర్ దృష్టికి సమస్యలు తీసుకుపోయి పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిలర్లు, వైస్ చైర్ పర్సన్ అధికారులు తమకు సహకరించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు చందర్ నాయక్, మోముల స్వాతి, తదితరులు ఉన్నారు.


# స్వయం సంవృద్ధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**-రుణాలతో ఆర్థికంగా ఎదుగుతున్న మహిళలు**

**-మండలంలో 617 సంఘాలకు రూ.34.25కోట్ల రుణాలు పంపిణీ**

**-స్త్రీనిధి ద్వార 237 సంఘాలకు రూ.3.85 కోట్ల రుణాలు అందజేత**



మహిళా సంఘాలకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, డిఆర్‌డిఒ ప్రభాకర్, ఎంపిపి కృపేష్ తదితరులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 31. ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని వైష్ణవి గార్డెన్స్‌లో డిఆర్‌డిఎ-సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వార 617 సంఘాలకు రూ.34.25 కోట్లు, స్త్రీనిధి ద్వార 237 సంఘాలకు రూజ3.85 కోట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొని మహిళా సంఘాలకు రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 343 మంది సభ్యులకు ఎంటర్‌ప్రైజస్‌ద్వార వివిద రకాల చిరువ్యాపారాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. మహిళలకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు బ్యాంకుల ద్వార అందిస్తుందని గుర్తు చేశారు. సంఘాల అభివృద్ధికి సహకరిస్తూ పని చేస్తున్న సెర్ప్ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. త్వరలో మహిళా సంఘాలకు భవనాలు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పించి సుస్థిరమైన జీవనోపాధిని కల్పిస్తున్నామన్నారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు వంద శాతం తీరిగి చెల్లిస్తున్నారని అందుకే బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముదుకు వస్తున్నాయన్నారు. సంఘాలు రుణాల చెల్లింపులు అన్‌లైన్ పద్దతిలో కూడ కోనసాగాస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపిపి కృపేష్, జడ్పిటిసి మహిపాల్, ఎంపిడిఒ జయరాం విజయ్, డిపియంలు బాల్‌రాజ్, నర్సింహ్మ, స్వర్ణలత, సూర్య, ఆర్‌యం ఉదయ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నిర్మల, కార్యదర్శి మహేశ్వరి, కోశాధికారి జ్యోతి, వివిద బ్యాంకుల మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



కొడంగల్ సన్‌సిటికాలనీలో సమస్యలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, జనవరి 31ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని సన్‌సిటి, కార్గిల్ కాలనీల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. మంగళవారం ఆయా కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడి సమస్యలతో పాటు అభివృద్ధికి సంభందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్గిల్‌కాలనీలో తాగునీటి పైప్‌లైన్ ద్వంసం కావడంతో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే పైప్‌లైన్ పనులు పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించడంతో అప్పటికప్పుడే పైప్‌లైన్ పనులను ప్రారంబించారు. అనంతరం ఇటీవలే విద్యుత్ షాక్‌తో చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పింఛన్‌కు సంభందించిన ధరఖాస్తును సంభందిత అధికారులకు సమర్పించి వెంటనే పింఛన్ వచ్చేలా చూడాలని అక్కడే ఉన్న మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను కాలనీవాసులు, పలువురు మైనార్టీ సోదరులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, ప్రభాకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, నవాజోద్దిన్, వెంకటయ్య(మాఫీ) తదితరులు పాల్గొన్నారు.

### 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి : సర్పంచ్ ఉదయశ్రీ

**యాచారం, జనవరి 31 ప్రభాతవార్త :** పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామ ఎస్సీ వసతి గృహంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా స్టడీ మెటీరియల్, స్టడీ కిట్‌ను మంజూరు చేయగా ఆమె విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వెంకటేష్, ప్రధానోపాధ్యాయుడు కిషన్, వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సర్పంచ్ ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి

## షాద్‌నగర్ మున్సిపల్‌ను మరింత అభివృద్ధి పరుస్తాం

**- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



కాలనీలోని మురుగు కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్, జనవరి 31, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్‌లోని ప్రతి కాలనీని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో అంతర్గ మురుగు కావలల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అంజజయ్యయాదవ్ భూమి పూజ చేసి పనుల ప్రారంభించారు. అనంతరం కాలనీలోని పలు వీధులను కౌన్సిలర్ లతా శ్రీశ్రీశైలంగౌడ్, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... మున్సిపాలిటీలో ప్రతి కాలనీలను సుందరమయంగా తీర్చిదిద్దుతున్నామని, అందుకు అవసరమైన నిధులను సహితం సమకూర్చుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలనీల్లో అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్లు, వీధి లైట్లు, పార్కులు వంటి అన్ని సౌకర్యాలకు కల్పిస్తున్నామని అన్నారు. ఇదేవిధంగా రాబోయే రోజుల్లో కాలనీలను మరింత అభివృద్ధి చేస్తాము. మున్సిపాల్టీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన చింతకింది వెంకటేష్‌కు రూ.43,500, రాయికల్ గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌గౌడ్‌కు రూ.60వేలు, కమ్మదనం గ్రామానికిచెందిన అఖిలకు రూ.13,500, మున్సిపల్ పరిధిలోని 17వ వార్డుకు చెందిన నసీమా బేగంకు రూ.2లక్షల50వేల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, 6వ వార్డు కౌన్సిలర్ లతాశ్రీశ్రీశైలంగౌడ్, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సర్కార్ హయాంలో రైతే రాజు

**-గోదాం,రైస్ మిల్లు నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి నిరంజన్‌రెడ్డి**



గోదాం, రైస్ మిల్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి తదితరులు

**యాలాల జనవరి 31,ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ హాయంలో రైతే రాజు అనే నానుడి మాట వాస్తవ రూపం దాల్చిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కన్నారు. మంగళవారం యాలాల మండలం దౌలాపూర్ గ్రామ పరిధిలో పిఎసిఎస్‌కు సంబంధించిన రూ.2.50కోట్ల వ్యయంతో గోదాం, రైస్ మిల్‌ల నిర్మాణానికి ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డిలతో కలిసి మంత్రి నిరంజన్‌రెడ్డి గోదాం, రైస్‌మిల్లు నిర్మాణానికి శంకు స్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆద్వర్యంలో వ్యవసాయానికి పెద్దపీఠ వేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు ధాన్యాన్ని నిల్వ చేసేందుకు వీలుగా గోదాం నిర్మాణాలు చేపట్టడం హర్షనీయమన్నారు. పిఎసిఎస్‌ల పరిధిలో రైస్ మిల్లును ఏర్పాటు చేయడం రైతులకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా, మాజీ ఎంపిపి కరణం పురుషోత్తంరావు, వైస్ ఎంపిపి రమేష్, కో అప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్‌బాబా, మండల పార్టీ అధ్యక్షులు రవీందరప్రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సర్పంచు వడ్డెరాములు, పిఎసిఎస్ సెక్రెటరీ భీరప్ప నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచి టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సిములు**



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సిములు

**కొడంగల్ రూరల్, జనవరి 31 (పభాతవార్త):** గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సిములు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక ఐబీలో విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో టీడీపీ పార్టీని గ్రామ స్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. దివంగత నందమూరి తారక రామారావు పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధితో సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తన పాలన మార్క్‌తో జన్మభూమి తదితర వాటితో ప్రజల చెంతకే పాలనతో ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఇంటింటికి టీడీపీ నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. టీడీపీ పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. సమావేశంలో పార్టీ కొడంగల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బాలకిషోర్‌యాదవ్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి డీకే.రాములు, కొడంగల్ మండల అధ్యక్షుడు తలారి శేఖర్, దామర్‌గిద్ద మండల అధ్యక్షుడు తిమ్మరెడ్డి, నాయకులు రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు మంచాల మండలంలో ప్రగతి నివేదన పాదయాత్ర

**ఇబ్రహీంపట్నం, జనవరి 31. ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి) చేపట్టిన ప్రగతి నివేదన పాదయాత్ర 11వ రోజుకు చేరుకుంది. పది రోజులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలంలో కోనసాగిన ప్రగతి నివేదన పాదయాత్ర నేడు ఉదయం మంచాల మండలంలోకి అడుగుపెట్టనుంది. నేటి ఉదయం 7:00గంటలకు మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో జరగనుంది.

### ఘనంగా శివస్వాముల మహాపూజ

**కొడంగల్, జనవరి 31ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని మహదేవుని ఆలయంలో శివస్వాముల మహపూజ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. శివమాలాధారణతో నియమ నిష్టలతో నిత్య పూజలు చేస్తున్న శివస్వాములు ఆలయంలో శివలింగానికి రుద్రాభిషేకం, బిల్వార్చన, శివాష్టకం తదితర పూజలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి శివస్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివకీర్తనలు చేస్తు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణలతో మారుమ్రోగింది. అనంతరం శివభక్తుడు వడ్డే కిష్టప్ప అద్వర్యంలో శివస్వాములకు అన్నదాన(బిక్ష) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



మహాపూజలో పాల్గొన్న శివస్వాములు